క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక


భిక్షపతి

మోత్కూరు : పద్మశాలీ సంఘం పట్టణ కమిటీని సోమవారం మున్సిపల్ కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పోచం భిక్షపతి, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా కూరపాటి రాములు, ప్రధాన కార్యదర్శిగా జిల్లా రవీందర్, ఉపాధ్యక్షులుగా పసునూరి యాదయ్య, వేముల నర్సయ్య, కొక్కుల వరలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా గుర్రం అంబదాస్, బిరుదు రామకృష్ణ, కోశాధికారిగా వేముల నారాయణ, ప్రచార కార్యదర్శులుగా జెల్ది సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా జెల్ది సోమయ్య, వంగరి యాదగిరి, చిలుక రాములు, రేగోటి సత్యనారాయణ, పెండెం రాజారాం, మహేశ్వరం నాగరాజు, వెంకటేషం, తాటి కరుణాకర్, పోచం సత్యలక్ష్మి, రమణ, పసునూరి లక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగుల రాములు, కన్నయ్య, సోమయ్య, జెల్ది రాములు, మహేశ్వరం వెంకటేశ్వర్లు, గుండు ప్రసాద్, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ


మజ్జిగ పంపిణీ చేస్తున్న అమరేందర్‌గౌడ్

భువనగిరిటౌన్ : జిల్లా గ్రంథాలయ సంస్థలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న పాఠకులకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెల్లంకి పురుషోత్తంరెడ్డి ఏర్పాటు చేసిన స్నాక్స్, మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రుకోధర్, యాదగిరిస్వామి, కావ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన

చౌటుప్పల్ : వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్‌లు పరిశీలించారు. వారి వెంట శశికుమార్, శివకుమార్, ఫిరోజ్ ఉన్నారు.

రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తిచేయాలి

ఆలేరురూరల్ : రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తిచేయాలని యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ పల్లె సత్యనారాయణ అన్నారు. రైల్వే అండర్ పాస్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షకు సోమవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, శ్రీనివాస్, సుభాష్, మహేష్, దశరథ, మల్లయ్య, బాసెట్టి రమేష్, రాజు, పత్తి రాములు, స్వామి, శ్రీనివాస్, రమేష్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

ఆలేరురూరల్ :మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుంచి మంజూరైన రూ. 4లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు సోమవారం జెడ్పీటీసీ కుడుదుల నగేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరుట్ల లక్ష్మిప్రసాద్ రెడ్డి, ఎంపీపీ అశోక్, సోమిరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బీబీనగర్: మండలంలోని జైనపల్లి గ్రామంలో సోమవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశంగౌడ్, ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ అంజయ్యగౌడ్, నిర్వాహకులు రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

భువనగిరిటౌన్ : రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని నిరుపేద ముస్లింలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరి ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండీ ఇంతియాజ్, పీఆర్‌ఓ ఇశ్రత్‌జహాన్, ఇస్తియాక్, రఫీ, షానూర్, రేయ్యాన్, వసీం తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : పట్టణంలోని మైనార్టీ ఎప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఉపేందర్‌రెడ్డి, సిహెచ్ జగన్ మోహన్‌ప్రసాద్, ఇద్రీష్, జమాన్‌షరీఫ్, సోహేల్, ఖయ్యుం, ఇక్బాల్‌చౌదరి పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ గోడళ్ల ప్రభాకర్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదమ్మ, వైద్యసిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు ఎదురుచూపులు

- మండలంలో పూర్తికావొచ్చిన వరికోతలు
- ఇంకా ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం రాసులు
- రైతులకు తప్పని ఇబ్బందులు


గుండాలలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం

గుండాల : ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. 20 రోజులుగా మండలం అంతటా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. హార్వెస్టర్లతో వరికోతలు కోస్తుండడంతో వడ్లను వెంటనే ట్రాక్టర్లలో నింపి డైరెక్ట్‌గా రైతులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం రాసులతో నిండిపోతున్నాయి. అయితే ఇంతవరకు మండలంలో ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించలేదు. దీంతో కేంద్రాల్లోని ధాన్యపు రాసుల వద్ద రైతులు రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది.

రైతులకు తప్పని తిప్పలు

ఈ నెల 15 నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రైతాంగం ఆయా గ్రామాల్లో గతంలో ఏర్పాటు చేసిన సెంటర్లలో ధాన్యాన్ని తీసుకొచ్చి పోస్తున్నారు. ఒక్కో కొనుగోలు కేంద్రంలో సుమారుగా ఐదారు వేల బస్తాల ధాన్యం ఆరబెట్టి రైతులు కాంటాల కోసం ఎదురు చూస్తున్నారు. ధాన్యం పోసేందుకు స్థలం లేక కొంత మంది రైతులు రోడ్ల వెంట, వ్యవసాయ బావుల వద్ద ఆరబెడుతున్నారు. ధాన్యాన్ని తూర్పారబట్టేందుకు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్ లేకపోవడంతో రైతులే స్వంతంగా డబ్బులు చెల్లించి ఫ్యాన్లు కిరాయికి తీసుకుని ధాన్యాన్ని పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సైతం లేకపోవడంతో కిరాయికి తెచ్చి ధాన్యాన్ని ఆరబెట్టాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోతున్నారు. గుండాలలో బండమీద పోసిన వరి ధాన్యం వర్షాలు పడితే పక్కనే ఉన్న రామసముద్రం చెరువులోకి వెళ్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

మండలంలో ఇలా..

మండల వ్యాప్తంగా గతంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 9 కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 4 సెంటర్లలో ధాన్యాన్ని సేకరించారు. ఈ సీజన్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో మరో 3 గ్రామాల్లో అదనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. బండకొత్తపల్లి, నూనెగూడెం, గంగాపురం గ్రామాల్లో ధాన్యం సేకరించనున్నట్లు సమాచారం.

ఇరువై రోజులైంది..



ధాన్యాన్ని తీసుకొచ్చి 20 రోజులవుతుంది. ఇంకా కాంటాలు ప్రారంభించలేదు. ఎప్పుడు తూకం వేస్తారోనని ఎదురు చూస్తున్నాం. సుమారుగా 150 క్వింటాళ్ల ధాన్యాన్ని ఆరబెట్టి తూర్పారబట్టి ఉంచాం. మబ్బులను చూసి వర్షాలు వస్తాయేమోనని భయపడుతున్నాం. త్వరగా కాంటాలు వేయాలని కోరుతున్నాం.

– తూనం రంగమ్మ, మహిళా రైతు

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు


మహిళతో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి బుడిగ జంగాల కాలనీలో చేపట్టిన పాదయాత్రను సోమవారం ప్రారంభించారు. అంతకు ముందు వైకుంఠ ద్వారం వద్ద శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల, పట్టణ అధ్యక్షుడు కానుగు బాలరాజు, బందారపు బిక్షపతి, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశం, నాయకులు నీలం పద్మ వెంకటస్వామి, ఆకుల గణేష్, గుండు నర్సింహ, బరిగే రాంచందర్, ముక్కెర్ల వెంకటష్, బిట్టు హరీష్, గుండు జ్యోతి, బొజ్జ సాంబేష్ తదితరులున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


మాట్లాడుతున్న వేదాసు వెంకయ్య

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య అన్నారు. సోమవారం రామన్నపేటలో నిర్వహించిన హాత్‌సే హాత్ జోడోయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి తాటిపాముల శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మంచిరాజు శరత్‌చందర్, గుండా జలందర్‌రెడ్డి, సంగిశెట్టి సాయిబాబు, కొత్తపల్లి సైదులు, యూసుఫ్‌జానీ, మహేందర్‌రెడ్డి, ఆవుల నర్సింహ, నర్సింహారెడ్డి, కోట పుల్లయ్య, గుఱుగంటి రాజు, జంగయ్యగౌడ్, శ్రీనివాస్, కె.మల్లేశం, లింగస్వామి, కిరణ్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం ఆ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి గడపకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, బాలకృష్ణ, రాసమళ్ళ యాదయ్య, అక్బర్‌అలీ, యాదయ్య, వెంకట్‌రెడ్డి, చంద్రయ్య, సత్తయ్య, మారయ్య పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న గూడూరు నారాయణ రెడ్డి

బీబీనగర్: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో బీజేపీ మండల నాయకుడు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లారు. పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బూత్ స్థాయిలో కార్యర్తలు పని చేస్తే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, నరోత్తమరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సతీష్, కృష్ణ, సంతోష్, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, శ్రీకాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు. బోధానందగిరి, ఆశ్రమ స్వామీజీలు పాల్గొన్నారు.

మోటకొండూర్ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని వర్టూర్ గ్రామంలో బూత్ లెవల్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన తండ సర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, ఝెల్లంల శ్రీధర్‌రెడ్డి, తండ కృష్ణ, గాజుల బాలరాజు తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తుర్కపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో బూత్ కమిటీ పన్నా ప్రముఖ్‌ను సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీలు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను గడప,గడపకు తెలియజేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఆలేరులో బీజేపీ జెండ ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, ఆంజనేయులు, గోనే క్రిష్ణ, పడాల శ్రీనివాస్, కొన్నే రాజు, బర్ల లచ్చయ్య, ప్రసాద్,విజయ్, ప్రభాకర్, శివకుమార్, లింగస్వామి, వెంకటేశం, బాలక్రిష్ణ, మధు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

చౌటుప్పల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20 నుంచి మే 5వరకు మునుగోడు నియోజకవర్గంలో చేపట్టనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెల్లికంటి సత్యం అన్నారు. పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని తక్షణమే నెరవేర్చాలన్నారు. చౌటుప్పల్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర మే 05న చండూరులో జరిగే బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు ఉడుత రామలింగం, పిల్లి శంకర్, బద్దుల సుధాకర్, రొండి నర్సింహ, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

చౌటుప్పల్ : సేవా కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ ముందుండాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమకూర్చిన శానిటైజర్ కిట్స్‌ను సోమవారం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మండల చైర్మన్ డిల్లీ శంకర్‌రెడ్డి, ప్రతినిధులు దేవనాక అంజయ్య, మంచికంటి రమేష్, వీసం చంద్రారెడ్డి, అనెమోని గోవిందరాజు, దాసోజు భిక్షమాచారి, డిల్లీ మాధవరెడ్డి, తొర్పునూరి మల్లేష్, చిరందాసు వెంకన్న, జెళ్ల మురళి, సుదర్శన్, వెంకట నర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

భువనగిరి : పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఎల్‌బీనగర్ కాలనీ వాసులకు అగ్ని ప్రమాదాలు సంబవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు, సురేందర్, పాండు, శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

జియోట్యాగింగ్ మగ్గాల పరిశీలన

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో జియోట్యాగింగ్ వేయడం కోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను సోమవారం జౌళిశాఖ సహాయ సంచాలకుడు విద్యాసాగర్ పరిశీలించారు. ఆయన వెంట ఏడీఓ ప్రసాద్, బాలమోహన్‌రెడ్డి ఉన్నారు.

కోటయ్యకు నివాళి

చౌటుప్పల్: పట్టణ కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఎలుకరాజు కోటయ్య ఆదివారం రాత్రి మృతిచెందాడు. కోటయ్య మృతదేహాన్ని సోమవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి సోమవారం సందర్శించి నివాళులర్పించారు.

గో సేవాశ్రమ ఏర్పాటు అభినందనీయం

యాదగిరిగుట్ట రూరల్ : స్వామి బోధానందగిరి గోసేవ ఆశ్రమం ఏర్పాటు చేసి గోసేవ చేయడం అభినందనీయమని యాదాద్రి ఆలయ ఈఓ గీతారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని సైదాపురంలో గల స్వామి బోధానందగిరి గో సేవాశ్రమ 9 వార్షికోత్సవాల్లో సోమవారం వారు పాల్గొన్నారు. గోవులకు పూజలు నిర్వహించి, ప్రదక్షిణలను చేశారు. అనంతరం శ్రీ కాల భైరవస్వామి ఆలయంలో అభిషేకం చేసి, హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలను ఆచరించారు. యాదాద్రి పుణ్యక్షేత్రం చెంతనే గోసేవాశ్రమం ఉండడం శుభసూచికమన్నారు. బోధానందస్వామి సేవలు అద్భుతమని కొనియాడారు. కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి బోధానందగిరి తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

భువనగిరిటౌన్ : భూదాన్ కార్యక్రమం ద్వారా దళితులకు ఇచ్చిన 15 ఎకరాల భూమిని కొంత మంది అమ్మకాన్ని పెట్టారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డికి రాజాపేట మండలం బొందుగల గ్రామ దళిత రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, బలరాం, సోములు, నర్సింగ్‌రావు, నాగరాజు, రాజు, బాలనర్సింహా, నర్సయ్య, దాస్ ఉన్నారు.

కుక్కల బెడదను అరికట్టాలి

భువనగిరిటౌన్ : కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ 13వ వార్డు కౌన్సిలర్ జనగాం కవితనర్సింహచారి సోమవారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కుక్కల విపరీతం పెరగడంతో బయటకు రావాలంటే బయపడాల్సి వస్తోందని వెంటనే కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం


భూదాన్‌పోచంపల్లి : రంజాన్ కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


ఆలేరురూరల్ : రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత


రామన్నపేట : రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

భూదాన్‌పోచంపల్లి : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు నాణ్యమైన విద్యనందించడానికి గురుకుల పాఠశాలలు, విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు, షాదీముబారక్ తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం మండలంలో మంజూరైన 29 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వధువరులకు నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తహసిల్దార్ వీరాభాయి, ఎంపీడీఓ బాలశంకర్, మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, షేక్ అఫ్జల్, నుస్రత్ షరీఫ్, సయ్యద్ అజ్జు, జహంగీర్, ఎండీ మక్బూల్, గునిగంటి మల్లేశ్, చంద్రయాదవ్, సీత శ్రవన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

రామన్నపేట : మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం ముస్లింలకు రంజాన్ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లి మైనార్టీ మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడంతోపాటు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇస్తుందన్నారు. మైనార్టీ పిల్లలకోసం ప్రత్యేకంగా గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రాజకీయ లబ్ధికోసం మత విద్వేషాలు సృష్టించే శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రామన్నపేటలో ఈద్గా, మౌలాలిచిల్లా దర్గా, మైనార్టీ కాలనీల్లో అభివృద్ధి పనులకు రూ. 50లక్షల వరకు నిధులు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, తహసీల్దార్ వి.అంజనేయులు, పీఏసీఎస్‌చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, ఎండీ ఆమేర్, బీఆర్‌ఎస్‌పార్టీ మండలఅధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, మైనార్టీవిభాగం అధ్యక్షుడు ఇనాయతుల్లాబేగ్, నాయకులు మీర్జా బషీర్‌బేగ్, ఎంఎ వాహెద్, అస్లాం బేగ్, జాడ సంతోష్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

అంధత్వ నివారణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం కక్కిరేణి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట క్రిష్టారెడ్డి, ఉపసర్పంచ్ ముప్పిడి సైదులు, మండల వైద్యాధికారి అశ్వినికుమార్, క్యాంప్ ఇంచార్జ్ నరేంద్ర, ఎఎస్ఎం కేతమ్మ పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని వైఎస్ఎస్ గార్డెన్‌లో సోమవారం ముస్లింలకు ఎమ్మెల్యే గొంగిడి సునీత రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, ఎండి ఫయాజ్, కుండె సంపత్, పత్తి వెంకటేష్, పూల శ్రవణ్, జల్లి నర్సింహులు, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సంతకాల సేకరణ


సంతకాల సేకరణ నిర్వహిస్తున్న జర్నలిస్టులు

ఆలేరురూరల్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భం గా ఆ సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఉపేంద్రచారి, దాసి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్‌లకి రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందజేయాలన్నారు. హెల్త్ కార్డులు అన్ని ఆస్పత్రుల్లో అమలుపర్చాలని, ట్రైన్ పాస్ విధి విధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో జర్నలిస్టులు ఝెలగల కుమారస్వామి, మొరిగాడి మహేష్, సిద్దులు, ముల్లెక్కల రవికుమార్, సిరిగిరి స్వామి, సీసా సాయిరాం, మల్లేష్, సంపత్, స్వామి, రాజు, శ్రీకాంత్, శ్రవణ్, మధు, పుట్ట మల్లేషం, బడుగు జహంగీర్, బందెల సుభాష్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, విక్రమ్, కృష్ణ, తునికి దశరథ, ఎండీ సలీం, చిరిగె శ్రీనివాస్, జాకంటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన దాసరి సతీష్ ఇటీవల మృతిచెందాడు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమకూర్చిన రూ.50వేల ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి సోమవారం మృతుడిక కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీఏ సైదులు, ఎంపీటీసీ పెండెల భారతమ్మ, బైరెడ్డి సందీప్ రెడ్డి, గూడెపు పాండు ,సోమన్న, మల్లేష్, వెంకన్న పాల్గొన్నారు. మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన అక్కెనపల్లి రాఘవులు అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. కాంగ్రెస్ నాయకులు సోమవారం అక్కెనపల్లి రాఘవులు మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వల్లభంట్ల పూర్ణచందర్‌రావు రూ. 5 వేలను, పన్మటి అంజయ్య రూ.5 వేలను, నారగోని అంజయ్య రూ.3 వేలను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగరాజు, రవిందర్‌రావు, లక్ష్మయ్య, కంబాల వీరయ్య, లింగమల్లు, పిచ్చయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని వెల్వర్తికి చెందిన నారి మల్లమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 24 వేల చెక్కును సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్మూరి రాములు , చెవ్వ వెంకటేశం, నాగిళ్ల యాదగిరి, బుడిగే కిష్టయ్య, నారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని రాంలింగంపల్లి గ్రామానికి చెందిన 20 మంది యువతీ, యువకులు సోమవారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, సర్పంచ్ రాములు నాయక్, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ మండల నర్సింహ, రమావత్ రవి, జ్యోతి, ఆర్. రవి, ఝాన్సి, పాండు, చక్రి పాల్గొన్నారు. అసంపూర్తిగా ఉన్న పోచంపల్లి చెరువు పూడికతీత పనులను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని పోచంపల్లి చెరువుకింది రైతు సంఘం నాయకులు దొడ్డమోని కృష్ణ, పోతగల్ల దానయ్య ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

ఆలేరురూరల్ : ఆలేరు విద్యుత్ సబ్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డివిజినల్ ఏడీఈ జి.సూర్యానాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆయన సూచించారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నానమాల ఉప్పలయ్య, కల్మూరి రాములు, పసల శౌరి, వెంకటనారాయణ, సత్తయ్య, నర్సయ్య, బూడిద పాపయ్య, గుండు శేఖర్, బొమ్మ నర్సింహ, కడవేరి వీరస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలని వినతి

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ప్రజాసేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గంధమల్ల కెనాల్ ద్వారా నీటిని అందజేసేందుకు గ్రామానికి చెందిన కొంతమంది రైతుల భూములను ప్రభుత్వం తీసుకుందని ఇప్పటివరకు పరిహారం చెల్లించకపోగా రైతుబంధు పడడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. రైతుల సమస్య పరిష్కరించకుంటే ఆందోళన చేపడతామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పోతరాజు శేఖర్, మీస బాలమల్లయ్య, వర్కాల తిరుపతి, మాటూరి బాలరాజు, బైకని సత్యం, శ్రీనివాస్, చంద్రయ్య, చెట్కూరి యాదగిరి, బింగి ఐలయ్య, పల్లెపాటి చంద్రయ్య, గుమ్ముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

చౌటుప్పల్: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 01వ వార్డు లింగారెడ్డిగూడెం గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, నల్ల పర్వతాలు, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, చిలువేరు నర్సింహ, మారగోని అశోక్, శ్రీనివాస్, కోటేశ్వర్, గణేష్, నర్సింహ, దాసు, కృష్ణ, అశోక్, ఉపేందర్‌చారి, శంకరయ్య, బ్రహ్మచారి, వెంకటేష్ పలువురు నాయకులు , తదితరులు ఉన్నారు.